# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


తేదీ : 06.11.2015
విజయవాడ

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : బాక్సైట్ మైనింగ్ ప్రతిపాదన విరమించుకోవాలని, జి.వో.నెం.97ను రద్దు చేయాలని కోరుతూ...**

రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ బాక్సైట్ మైనింగ్ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించి అందుకోసం సుమారు 3వేల ఎకరాల అడవిని కేటాయిస్తూ గురువారం జి.వో.నెం. 97ను జారీ చేయడం అన్యాయం. హానికరమైన బాక్సైట్ మైనింగ్ ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, జి.వో.ను రద్దుచేయాలని కోరుతున్నాము.

“ఏ రూపంలోనూ బాక్సైట్‌ను వెలికితీయడానికి మేం అంగీకరించేది లేదు. స్థానికులతో కలిసి ఉద్యమిస్తాం. గిరిజనుల బ్రతుకులు నాశనం చేస్తుంటే మేం చూస్తూ ఊరుకోం.” అని ప్రతిపక్షనేతగా మీరు 2010నంబంర్ 18న విశాఖ జిల్లా అనంతగిరిలో బహిరంగంగా ప్రకటన చేశారు. ఎన్నికల ప్రచారంలోనూ టిడిపి ఇదే వైఖరి వ్యక్తం చేసింది. కానీ అందుకు భిన్నంగా ఇప్పుడు బాక్సైట్ తవ్వకాలకోసం జి.వో.జారీ చేయడం తగదు.

గతంలో కేంద్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణశాఖ నియమించిన జె.సి.కాలా కమిటీ కూడా బాక్సైట్ తవ్వకాల వల్ల స్థానిక గిరిజనులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొంది. ఆనాటి రాష్ట్ర గిరిజన సలహామండలి (టి.ఏ.సి) కూడా బాక్సైట్ మైనింగ్ చేయరాదని తీర్మానించింది. పంచాయితీరాజ్ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ (పీసా) చట్టం ప్రకారం ఆ ప్రాంతంలోని గ్రామ సభల సమ్మతి లేకుండా ఎటువంటి మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడానికి వీలు లేదన్న సంగతి మీకు తెలుసు. కేవలం గిరిజనుల ప్రయోజనాలకు నష్టం కలగడమే కాక, విశాఖ అటవీ ప్రాంతంనుండి దిగువకు వచ్చే సీలేరు, శారద చంపావతి, గోస్తని తదితర నదుల ప్రవాహాలుకూడా కలుషితమవుతాయి. కాలక్రమంలో ఆయా నదుల్లో నీటి లభ్యతకూడా తగ్గే ప్రమాదం వుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.

బాక్సైట్ మైనింగ్ పట్ల గిరిజనుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. నదీ పరీవాహ ప్రాంత ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అంశాలన్నింటినీ పరిగణలోనికి తీసుకొని ప్రజా ప్రయోజనాలకు హానికరమైన బాక్సైట్ మైనింగ్ ప్రతిపాదనను విరమించుకోవాలని, జి.వో.నెం.97ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి